క్లుప్తంగా

శ్మశాన వాటిక రస్తాకు శంకుస్థాపన



కొమరోలు : శంకుస్థాపన చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు రమణరెడ్డి

కొమరోలు: మండలంలోని ముక్తాపురం గ్రామ పంచాయతీలోని వెన్నంపల్లె గ్రామ శ్మశాన వాటికకు వెళ్లే దారి లేక గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ నాయకుడు కామూరి రమణరెడ్డి శ్మశానవాటిక రస్తా అభివృద్ధికి ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముక్తాపురం సర్పంచ్ రమణరెడ్డి, ఎంపీటీసీ రామలక్ష్మి, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పొదిలి సీఐకి సన్మానం



సీఐని సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

పొదిలి: పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కేవీ రాఘవేంద్రను ఆదివారం పట్టణ ప్రముఖులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు జీసీ సుబ్బారావు, కంకణాల రమేష్, సామి రాజా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, జి.చెన్నారెడ్డి, గూడూరి వినోద్, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్ తదితరులు ఉన్నారు.

ఐబీపీఎస్‌లో సత్తా చాటిన విద్యార్థినులు





కె.సుకృతి ఇవాంజలిన్ నెల్లూరి తేజ

పెద్దదోర్నాల: మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన నెల్లూరి తేజ సెంట్రల్ బ్యాంక్ ఇండియా పీఓగా ఎంపికయ్యారు. అలాగే దోర్నాలకు చెందిన కె.సుకృతి ఇవాంజలిన్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పీఓగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో క్లర్క్‌గా ఏకకాలంలో రెండు పోస్టులకు ఎంపికయ్యారు. శనివారం వెలువడిన ఐబీపీఎస్ ఫలితాల్లో వీరు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుకృతి గత నెలలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు సంబంధించి తెలంగాణలో క్లర్కు పోస్టుకు కూడా ఎంపిక కావడం విశేషం.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పదో తరగతి పరీక్షల సందర్భంగా కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

గుంటి గంగ ఆలయంలో..



తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. నాలుగు చీరలు బహూకరించారు. ఆలయానికి రూ. 3,876 ఆదాయం వచ్చినట్లు ఆర్ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఈఓ భాస్కర్ రెడ్డి, ఆలయ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

అల్లూరి పోలేరమ్మ ఆలయంలో..



మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. పుట్ట, నాగశిలలకు భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్

● ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



వైఎస్సార్ ఆసరా చెక్కులు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

కంభం: మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక వాసవీ విద్యానికేతన్‌లో ఆదివారం కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాలకు సంబంధించి వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, మహిళలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా అమలు చేశారని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకు వెళ్తున్న ఎమ్మెల్యేలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు మహిళలను నమ్మించి మోసం చేశారని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లాలో 36,768 గ్రూపులకు సంబంధించి రూ.1120 కోట్లను విడతల వారీగా మహిళల అకౌంట్లలో జమ చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడతలో రూ.6419 కోట్లు మహిళల ఖాతాల ప్రభుత్వం జమ చేసిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డికి మహిళలు అండగా నిలవాలని కోరారు. సమావేశానికి హాజరైన ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా చెక్కులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను వెలుగు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం మత్స్యకారులకు సబ్సిడీ వాహనాలు, ఐస్ బాక్సులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాబురావు, ఎంపీపీలు చేగిరెడ్డి తులశమ్మ, ఓసురారెడ్డి, వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి జ్యోతి, వెంకటరాజు, చెన్నువిజయ, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్, సర్పంచులు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పక్కన షంషేర్ ఆలీబేగ్

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎ–1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్లోబల్ మహోత్సవ్–23 ముగింపు వేడుకలు కళాశాల చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం షంషేర్ ఆలీబేగ్ అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగం వస్తే తక్షణమే జాయిన్ కావాలని, ఆ తర్వాత మంచి అవకాశాల కోసం ప్రయత్నించాలని సూచించారు. కళాశాల చైర్మన్ షంషేర్ ఆలీబేగ్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం ఎంతో ఆనందదాయకమన్నారు. కళాశాల వ్యవస్థాపకులు ఉస్మాన్ బేగ్, పొదిలి బీఈడీ కళాశాల చైర్మన్ అలీ బేగ్, డాక్టర్ షేక్ మక్బుల్ బాష, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి పీఎల్పీ యాదవ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మురారి తేజోరమ్మ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రఫీ , వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్తమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పొదిలి సీఐ

పొదిలి సీఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేంద్ర ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కంభం: కంభం, అర్ధవీడు యోగివేమన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కందులాపురం కూడలిలోని సీఎల్ఆర్ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం సాయంత్రం కూలింగ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే కందులాపురం కూడలిలో రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల ఈశ్వరరెడ్డి, గొంగటి చెన్నారెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, వెంగళరెడ్డి, కోటారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు

త్రిపురాంతకం: దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు అందించేందుకు మార్కాపురంలో ఈ నెల 5న ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ దివ్యాంగుల జోనల్ ఇన్‌చార్జి ఎం శ్యామ్ తెలిపారు. మార్కాపురం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి నేతృత్వంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవయవాలు లేనివారు ముందుగా వచ్చి కొలతలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్, 4 ఫొటోలతో హాజరుకావాలని కోరారు.

ఆధారాలు సేకరించిన క్లూస్ టీం

మార్కాపురం: పట్టణంలోని శివాజీ నగర్ 3వ లైన్‌లో శనివారం రాత్రి వెలుగు చూసిన చోరీ కేసుకు సంబంధించి ఒంగోలు నుంచి వచ్చిన క్లూస్ టీం అధికారులు ఆధారాలు సేకరించారు. సుమారు 27 తులాల బంగారు ఆభరణాలు చోరీ అయినట్లు బాధితుడు బొమ్మలాపురం రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఎస్సై సువర్ణ తెలిపారు. దొంగల ఆచూకీ కోసం సీసీ టీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

ఫైబర్ గ్యాస్ సిలిండర్లపై అవగాహన



వినియోగదారునికి ఫైబర్ సిలిండర్ అందిస్తున్న ఐఓసీ మేనేజర్

మార్కాపురం: పట్టణంలోని పీఎల్‌పీ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఆదివారం ఫైబర్ గ్యాస్ సిలిండర్ల(10 కిలోలవి)ను ఐఓసీ(ఎల్‌పీజీ) జిల్లా మేనేజర్ భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫైబర్ సిలిండర్‌లో ఎంత గ్యాస్ ఉందో తెలుస్తుందన్నారు. పాత ఇనుప సిలిండర్లలాగా మరకలు, తుప్పు పట్టే అవకాశం లేదని, ఇనుప సిలిండర్ కంటే 50 శాతం తక్కువ బరువు ఉంటుందన్నారు. అగ్నిప్రమాదం సంభవించినా పేలిపోయే అవకాశం తక్కువని చెప్పారు. కార్యక్రమంలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పీఎల్‌పీ యాదవ్, మేనేజర్లు రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



గొట్లగట్టులో ..



పందిళ్లపల్లెలో కేక్‌కట్ చేస్తున్న సర్పంచ్ సుబ్బారెడ్డి



దొనకొండ: ఏబీఎం చర్చి ముందు హోసన్న చెప్తున్న చిన్నారులు



ర్యాలీలో పాల్గొన్న ఎస్సై సువర్ణ తదితరులు



పొదిలి పట్టణంలో..



వైపాలెంలో..

దొనకొండ: మట్టల ఆదివారంను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సెయింట్ ఆన్ హాస్పిటల్ నుంచి మ్రాని కొమ్మలు చేబూని దావీదు తనయా హోసన్నా...అంటూ పునీత అంతోని వారి దేవాలయానికి చేరుకున్నారు. రెవరెండ్ ఫాదర్ స్టెనిస్లాస్ ప్రార్థనలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని ఏబీఎం చర్చిలో పాస్టర్ ప్రభుదాసు ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఇండ్లచెరువులో పాస్టర్ లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో చిన్నారులు ఈత మట్టలు పట్టుకుని పురవీధుల్లో తిరిగారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

బేస్తవారిపేట: మండలంలోని పందిళ్లపల్లె డాక్టర్ విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో, స్థానిక టీచర్స్ కాలనీలోని బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 40 రోజుల ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తుకు జయం జయం అంటూ పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ చేశారు. క్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణ మార్గాలలో ప్రతి ఒక్కరు నడవాలని ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య కోరారు. పందిళ్లపల్లెలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో పందిళ్లపల్లె సర్పంచ్ పోలక వెంకట సుబ్బారెడ్డి, సంఘ పెద్దలు అగస్టీన్, చల్లగాలి అనీత, ప్రశాంతి పాల్గొన్నారు.

మార్కాపురం: మట్టల ఆదివారం వేడుకలను మార్కాపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన ఈత మట్టలను చిన్నారులు చేతపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఏసుక్రీస్తును స్తుతిస్తూ భక్తి గీతాలు ఆలపించారు. మార్కాపురం పట్టణంలో ఎల్ఈఎఫ్ చర్చి పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో టూటౌన్ ఎస్సై సువర్ణ, వార్డు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ సండే స్కూల్ ఇన్‌చార్జి లావణ్య ఆధ్వర్యంలో చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు.

పొదిలి: స్థానిక సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో స్తోత్ర జయోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కాపరి జి.సురేష్‌కుమార్, సండే స్కూల్ ఇన్‌చార్జి సువర్ణబాయి, చర్చి కమిటీ చైర్మన్ జి.వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని కొనకనమిట్ల, నాయుడుపేట, గొట్లగట్టు, ఎదురాళ్లపాడు, వద్దిమడుగు, పెదారికట్ల చర్చిలలో ప్రత్యేక కూటములు నిర్వహించారు. సువార్తికులు కోలా మాణిక్యం, గొంగటి కిషోర్‌కుమార్, జాన్, మారంరెడ్డి కాశిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీ నిర్వహించారు.

యర్రగొండపాలెం: స్థానిక ఎల్ఈఎఫ్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఈత మట్టలతో ర్యాలీ నిర్వహించి, క్రీస్తు గీతాలు ఆలపించారు.

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

● ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు



నాయకులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే అన్నావెంకటరాంబాబు

కంభం: మళ్లీ వచ్చేది మనందరి వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. ఆదివారం కంభంలో అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట మండలాల ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. చిన్న చిన్న లోపాలు ఉంటే సరిచేసుకొని అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడి కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని, ప్రతి పక్షాలు ఎన్నికుట్రలు పన్నినా రాష్ట్రంలో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ నెల 7 నుంచి నిర్వహించబోతున్న ×జగనన్న నువ్వే మా నమ్మకం₹ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మూడు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

తర్లుపాడు: ఇరవై ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనానికి కలుజువ్వలపాడు హైస్కూల్ వేదికైంది. 2002–03 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ఆదివారం ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు యోగ క్షేమాలు తెలుసుకుని అలనాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులు జగన్నాథం, మల్లికార్జునరావు, రామకృష్ణ, ఆంజనేయప్రసాద్, చెన్నారెడ్డి, రామారావు, పద్మనాభరెడ్డి, పద్మజ, రమాదేవి, శివారెడ్డి తదితరులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు పీరారెడ్డి, మహేష్, కాశీశ్వరరెడ్డి, గురునాథం, అనంతరెడ్డి, యోహాన్, కరీముల్లా, భూలక్ష్మి, నాగలక్ష్మి, శివమ్మ, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు



ముండ్లమూరులో మాట్లాడుతున్న ఎస్ఐ సంపత్‌కుమార్



తూర్పుగంగవరం పరీక్ష కేంద్రం పరిశీలిస్తున్న ఎస్సై ప్రేమ్ కుమార్



మాట్లాడుతున్న డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి

దర్శి: మండల కేంద్రంలో జరిగే పదో తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మాట్లాడుతూ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. 100 మీటర్ల దూరంలో జిరాక్స్ సెంటర్లు, ఇతర దుకాణాలు మూసివేయాలని చెప్పారు. కేంద్రాల్లోకి స్మార్ట్ వాచ్‌లు, సెల్‌ఫోన్‌లు, ఐపాడ్‌ల అనుమతి లేదన్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ రామకోటయ్య, ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు: ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తాళ్లూరు మండలంలో ఏడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తాళ్లూరులో వీకే ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, సరస్వతి హైస్కూల్, తూర్పు గంగవరంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రగతి హైస్కూల్, బొద్దికూరపాడులో జెడ్పీ ఉన్నత పాఠశాల, అమెరికన్ పబ్లిక్ స్కూల్స్‌ను పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించినట్లు ఎంఈఓ జి. సుబ్బయ్య తెలిపారు. 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

దొనకొండ: మండలంలో 10వ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు దొనకొండ ఎస్ఐ యం.సైదుబాబు ఆదివారం తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కురిచేడు: పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఎం. దేవకుమార్ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

ముండ్లమూరు: పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ ఎల్ సంపత్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. సెల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్‌లకు అనుమతి లేదన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

పొదిలి: పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ కేవీ రాఘవేంద్ర తెలిపారు. పరీక్షల ఏర్పాట్లపై ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను వెంట తీసుకెళ్లవద్దని విద్యార్థులకు సూచించారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే విద్యార్థులతో పాటు సంబంధిత ఇన్విజిలేటర్‌పైనా చర్యలుంటాయన్నారు. ప్రశాంతంగా పరీక్షలు పూర్తయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు.

యర్రగొండపాలెం: వైపాలెంలోని నాలుగు కేంద్రాల్లో టెన్త్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ పి.ఆంజనేయులు తెలిపారు. మొత్తం 811 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షల ఏర్పాట్లపై ఆదివారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు ఒక గంట ముందుగా వచ్చి తమ హాల్‌టిక్కెట్ నంబర్లు చూసుకోవాలని చెప్పారు.

త్రిపురాంతకం: మండలంలో ఐదు కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె.తులసి మల్లికార్జుననాయక్ తెలిపారు. మొత్తం 723 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు.

పెద్దదోర్నాల: మండలంలో 4 కేంద్రాలల్లో 560 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నట్లు ఎంఈఓ మస్తాన్ నాయక్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేశామని చెప్పారు.

బాధ్యతాయుతంగా ఇన్విజిలేషన్ చేయాలి



కొమరోలు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశ్వర్లు

కొమరోలు: ఇన్విజిలేటర్లందరూ పదో తరగతి పరీక్ష హాలులో బాధ్యతాయుతంగా ఇన్విజిలేషన్ విధులు నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన పరీక్ష కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరీక్ష ఉన్న రోజుల్లో 8.30 గంటలకల్లా పరీక్ష కేంద్రానికి ఇన్విజిలేటర్లు చేరుకోవాలన్నారు. లాటరీ పద్ధతి ద్వారా పరీక్ష రూములను కేటాయిస్తారన్నారు. 9 గంటల్లోపు కేటాయించిన హాలులోకి వెళ్లాలన్నారు. ఐడెంటిటీ కార్డును తప్పకుండా తీసుకుని వెళ్లాలని, విద్యార్థుల వద్ద ఎలాంటి పేపర్లు లేకుండా తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా చూడాలన్నారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి



సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

మార్కాపురం: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 323వ వర్ధంతిని మార్కాపురం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సాయి తేజ నేత్ర వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు రాజ్యాధికారం అందించడం కోసం పాపన్న గౌడ్ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రంగస్వామిగౌడ్, నాగార్జునగౌడ్, రంగనాయకులగౌడ్, గుడ్ల వెంకటేశ్వర్లుగౌడ్, వెంకటనరసింహారావుగౌడ్, వెంకట్రావుగౌడ్, కృష్ణగౌడ్, గజ్జా వెంకటేశ్వర్లుగౌడ్, రంగారావుగౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



బహుమతులతో చిన్నారులు

కొనకనమిట్ల: శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గొట్లగట్టు గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన భరత నాట్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. దర్శి స్నేహ సంగీత డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన శ్రీరామచంద్రమూర్తికి నాట్య నీరాజనం, కూచిపూడి, భరతనాట్యం, పల్లెపదుచుల సన్నివేశాలు ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నాయి. మాస్టర్ ప్రతిమ సునీల్ బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.